GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 01 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం 30-08-2024 | పేజీలు : 3

## ఎవరినీ ఉపేక్షించేది లేదు

### ముఖ్యమంత్రి హెచ్చరిక

**టీ మీడియా,ఆగస్టు 29,హైదరాబాద్:** లో హైడ్రా పేరు చెప్పి భయపెట్టి, బెదిరించి కొందరు కిందిస్థాయి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారని వచ్చిన ఫిర్యాదులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారు స్పందించారు. గతంలో ఇచ్చిన నోటీసులు, రెండు మూడేండ్ల కిందటి ఫిర్యాదులను అడ్డంగా పెట్టుకొని కొన్ని చోట్ల రెవిన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. ఇలాంటి వసూళ్లకు పాల్పడే వారిపై ఫోకస్ పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు.

# మాలీవుడ్‌లో హేమ కమిటీ రిపోర్ట్

# సునామీ

- ఒక్కొక్కరుగా బయటకొస్తున్న బాధితులు
- 17 కేసులు ఇప్పటికి నమోదు
- 2019లోనే ప్రభుత్వానికి నివేదిక




**టీ మీడియా, ఆగస్టు 29,తిరువనంతపురం :**అంతులేని ఆ వినీలాకాశం నిండా మిల మిలా మెరిసే నక్షత్రాలు.. అందమైన చందమామ.. వెన్నెల రాత్రుల్లో కంటికి ఇంపుగా కనిపించే దృశ్యాలివి. కానీ అత్యంత మనోహరంగా కనిపించే ఆ ఆకాశం నిండా ఎన్నో అంతు చిక్కని రహస్యాలుంటాయి. అయితే నిజంగా ఆ నక్షత్రాలు మెరిసేవీ కావు.. చంద్రుడు భూమిపై నుంచి కనిపించే అంత అందగాడు కూడా కాదు.. ఇది సైన్స్ చెప్పే నిజం. కంటికి కనిపించేదంతా అన్ని సార్లు నిజం కాదు.. ఒక్కోసారి ఉప్పు కూడా పంచదారలానే కనిపిస్తుంది.ఇవన్నీ తాజాగా మలయాళ సినీ పరిశ్రమలో సంచలనం సృష్టిస్తున్న హేమ కమిటీ రిపోర్ట్ తన నివేదిక ప్రారంభంలో ప్రస్తావించిన వాక్యాలు. నిజానికి ఈ 2-3 వాక్యాలతోనే తన 295 పేజీల రిపోర్ట్‌లో ఏమందన్న విషయాన్ని స్పష్టంగా తేల్చేసింది. సరే అందులో 63 పేజీలు ఎందుకు తొలగించారన్నది వేరే విషయం. రిపోర్ట్ రిలీజైన మొదట్లో కేవలం మాలివుడ్‌కి మాత్రమే పరిమితం అనుకున్న ఈ దుమారం. రోజులు గడిచే కొద్దీ విస్తరించడం మొదలైంది

### 2019లోనే నివేదిక

నిజానికి ఈ నివేదికను 2019లోనే కమిటీ అందించింది. అయితే అనేక చట్టపరమైన కారణాలు, ఇతర కారణాల వల్ల ఇప్పటి వరకు దాన్ని బయట పెట్టలేదు కేరళ ప్రభుత్వం. ఆ నివేదికను విడుదల చెయ్యవద్దంటూ గతంలో ఓ మలయాళ చిత్ర నిర్మాత వేసిన పిటిషన్‌ను కేరళ హైకోర్టు డిస్మిస్ చెయ్యడంతో ప్రభుత్వం దానిని బాహ్య ప్రపంచంలోకి తీసుకొని రాక తప్పలేదు. అయితే ఇందులో వ్యక్తిగత గోప్యతను దృష్టిలో పెట్టుకొని బాధితులు, అలాగే ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి పేర్లను మాత్రం ప్రస్తావించలేదు.ఈ రిపోర్ట్ బయటకు వెల్లడి కావడంతోనే మలయాళ చిత్ర పరిశ్రమలో ఓ కుదుపు మొదలయ్యింది. ఆలోచనాత్మక చిత్రాలకు, ప్రయోగాలకు పెద్ద పీట వేస్తూ దేశం మొత్తానికే ఆదర్శంగా నిలిచే మాలీవుడ్ తెర వెనుక ఇన్ని చీకటి కోణాలున్నాయా అన్న విషయం హేమ కమిటీ నివేదిక బయటపడిన తర్వాతే బాహ్య ప్రపంచానికి వెల్లడయ్యింది. దీంతో ఇన్నాళ్లు వేధింపుల్ని భరిస్తూ చీకట్లోనే ఉండిపోయిన బాధితులు ఒక్కొక్కరూ బయటకొస్తున్నారు. తాము ఎదుర్కొన్న అనుభవాలను వెల్లడిస్తున్నారు. మరి కొందరు పోలీస్ స్టేషన్ మెట్లెక్కారు కూడా.మరో నటి మిను మునీర్ కూడా నటులు ముఖేష్, జయసూర్య, మనియన్పిళ్ల రాజు, ఇద్దేవల బాబు తనను షఉటింగ్ సమయాల్లో వేధించారని ఆరోపించారు. తాజాగా వాళ్లు తనను బెదిరిస్తూ మేసెజ్‌లు పెడుతున్నారంటూ ఓ స్క్రీన్ షాట్‌ను కూడా సోషల్ మీడియాలో షేర్ చేశారు.ఓ షఉటింగ్ సమయంలో వాష్ రూమ్‌కి వెళ్లి బయటకు వచ్చిన తనను నటుడు జయసూర్య కౌగిలించుకోవడమే కాకుండా, తన ప్రమేయం లేకుండానే ముద్దు పెట్టారని.. ఊహించని ఆ ఘటనతో తాను షాక్‌గురై అక్కడ నుంచీ పారిపోయానంటూ తాజాగా ఓ జాతీయ మీడియాకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. ఆయనతో ఉన్నట్టయితే తనకు మరిన్ని అవకాశాలిస్తానని కూడా జయసూర్య ఆఫర్ చేశారని కూడా ఆరోపించారు. అలాగేసెక్రటరీ బాబు కూడా తనకులో సభ్యత్వం ఇప్పిస్తానని చెప్పి ఫ్లాట్‌కి రమ్మని పిలచి శారీరకంగా వేధించారని కూడా మునీర్ ఆరోపణలు చేశారు. ఇలాంటి అనుభవాలు చాలా మందితో తనకెదురయ్యాయన్నది మునీర్ ఆరోపణ. మరోవైపు తనపై వచ్చిన ఆరోపణల విషయంలో ముఖేష్ రియాక్టయ్యారు. గతంలో తనను మునీర్ ఆర్థికంగా సాయం అడిగారని, కాదన్నందుకే తనపై ఆరోపణలు చేస్తున్నారన్నది ఆయన వాదన. ఈ విషయంలో పూర్తి స్థాయి విచారణ జరగాలని ఆయన కూడా డిమాండ్ చేశారు.మరోవైపు బెంగాలీ నటి శ్రీలేఖ మిత్ర కూడా దర్శకుడు రంజిత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. సినీ ఇండస్ట్రీలో మహిళలపై వేధింపులు సర్వ సాధారణం అన్నది ఆమె వాదన. ఆ విషయం అందరికీ తెలుసని, ఓ రకంగా చెప్పాలంటే ఇది ఇండస్ట్రీలో సాధారణ విషయంగా మారిపోయిందని శ్రీలేఖ చెబుతున్నారు.

### నివేదిక ఆలస్యంపై విమర్శలు

నిజానికి ఈ నివేదిక బయట పెట్టగానే%% తొలిసారి స్పందించిన బాలివుడ్ నటి తనూ శ్రీ దత్తా%% ఈ విషయం తేల్చడానికి ఇన్నేళ్లు పట్టిందా అంటూ కమిటీపైనే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నివేదిక ఇచ్చిన తర్వాత కూడా దానిని దాచి పెట్టడంపై కూడా విమర్శలు గుప్పించారు. ఈ కమిటీలన్నీ కాలక్షేపం కోసమే తప్ప పెద్దగా ఉపయోగం లేదన్నది ఆమె మాట. గతంలో తనను వేధించారంటూ నటులు దిలీప్, నానా పటేకర్‌లపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఇప్పుడు కూడా హేమ కమిటీ నివేదికపైనే అదే స్థాయిలో ఫైర్ అయ్యారు. వేధింపులకు పాల్పడిన వారికి శిక్ష పడనంత వరకు ఇలాంటి కమిటీలు ఎన్ని వేసినా ఏం లాభం అన్నది తనూ శ్రీ దత్తా మాట.

### టాలివుడ్ పరిస్థితేంటి?

టాలివుడ్‌లో అప్పుడప్పుడు ఒకటి అరా ఇలాంటి వార్తలు వచ్చినప్పటికీ మలాయళ సినీ పరిశ్రమలో వచ్చినంతగా రాలేదు. గతంలో ఒకరిద్దరు నటుల విషయంలో ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పటికీ ఆ తర్వాత వాటికి పెద్దగా ప్రాముఖ్యం లభించలేదు. అదీగాక మాలివుడ్‌లో బహిరంగంగా ఫిర్యాదులు చేసినట్టు టాలివుడ్‌లో ఎవరి నుంచి ఎలాంటి ఫిర్యాదులు లేవనే చెప్పాలి. తెలుగు సినీ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్ గురించి గతంలో నటి మాధవీ లత, రాధికా ఆప్టే వంటి ఒకరిద్దరు తప్ప మిగిలిన వారెవ్వరూ బహిరంగ వ్యాఖ్యలు చెయ్యలేదు.

### ప్రతి చోటా ఇదే పరిస్థితా..?

సాధారణంగా సినీ ఇండస్ట్రీలో ఇలాంటి వేధింపులు వారసత్వంగా సినిమాల్లోకి వచ్చిన వాళ్లకు పెద్దగా ఎదురుకావు. కానీ కొత్తగా ఈ రంగంలో ఎదగాలనుకునే వాళ్లకు, ఎన్నో ఆశలతో రంగులలోకంలోకి వచ్చి ఆ తర్వాత ఏ జూనియర్ ఆర్టిస్టుగానే, క్యారక్టర్ ఆర్టిస్టుగానే ఇండస్ట్రీలో సెటలైన వాళ్లకు ఏదో ఒక సమయంలో వేధింపులు సర్వ సాధారణం అన్న విషయం జగమెరిగిన సత్యం. ఈ వేధింపులు కేవలం సినిమా ఇండస్ట్రీకే కాదు%% అన్ని చోట్లా ఏదో ఒక రూపంలో కనిపిస్తూనే ఉంటోంది. వర్క్ ప్లేస్‌లో మహిళలకు రక్షణ అందించే విషయంలో కొన్ని కార్పోరేట్ సంస్థలు స్వీయ నియమాలను ఏర్పాటు చేసుకొని కమిటీల ద్వారా ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నప్పటికీ.. చాలా సంస్థల్లో అలాంటి ఏర్పాట్లు లేవు. అందులోనూ వెండితెర వెలిగిపోవాలని వచ్చి ఆ మసక మసక చీకట్లలో గడిపే జీవితాల గురించి ఎప్పుడో ఒక్కసారి ఇలాంటి హేమ కమిషన్ రిపోర్టుల ద్వారా ప్రపంచానికి తెలియడం.. కొద్ది రోజుల పాటు చర్చ నడవటం.. ఆ తర్వాత మళ్లీ పరిస్థితులు మాములు కావడం ఇది సర్వ సాధారణంగా మారుతోంది. మరి ఈ సారి మలయాళ సినీ పరిశ్రమలో పుట్టినలం ఎటు దారి తీస్తుంది..?

---

## బిడ్డను చూసి కేసీఆర్

# తీవ్ర భావోద్వేగం

### -పుట్టినింటిలో ఆత్మీయ స్వాగతం

**టీ మీడియా, ఆగస్టు 29, హైదరాబాద్ బ్యూరో:** ఎర్రవెల్లిలోని మాజీ సీఎం కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు ఆయన తనయ కవిత. భర్త, కుమారుని తో కలిసి వచ్చిన ఆడబిడ్డకు పుట్టినింటిలో ఆత్మీయ స్వాగతం లభించింది. అక్కడి సిబ్బంది దిష్టి తీసి ఇంట్లోకి స్వాగతించారు. కన్న బిడ్డను చూడగానే భావోద్వేగానికి గురయ్యారు కేసీఆర్.ఆయన కళ్లల్లో నీటి చెమ్మ కనిపించింది. ఇంట్లోకి వెళ్లిన వెంటనే తండ్రి పాదాలకు నమస్కరించారు కవిత. బిడ్డను ఆప్యాయంగా అక్కున చేర్చుకుని ఆశీర్వదించారు కేసీఆర్. కేసీఆర్ మోములో చాలాకాలం తర్వాత బిడ్డను చూసిన ఆనందం కొట్టొచ్చినట్లు కనిపించింది.కవిత రాకతో ఎర్రవెల్లి కేసీఆర్ నివాసంలో సంతోషాలు వెల్లివిరిశాయి. కవిత రాక సందర్భంగా పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకున్నారు. 10 రోజుల పాటు ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లోనే ఉండనున్నారు కవిత. పదిరోజుల తర్వాత అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. సహకరించాలని కార్యకర్తలు, అభిమానులకు కవిత విజ్ఞప్తి చేశారు.

---

# డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థను బలోపేతం చేస్తాం

### -మంత్రి శ్రీ పొంగులేటి

**టీ మీడియా, ఆగస్టు 29,హైదరాబాద్:** రాష్ట్రంలో విపత్తులు సంభవించినప్పుడు వాటిని తట్టుకుని ప్రాణ నష్టం, ఆస్తి నష్టం తగ్గించడానికి, ఆకస్మికంగా ఎదురయ్యే పరిస్థితులను సైతం ఎదుర్కొనేలా విపత్తుల నిర్వహణ వ్యవస్థను (డిజాస్టర్ మేనేజ్మెంట్) బలోపేతం చేస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరద కార్యాచరణ ప్రణాళికపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ అరవింద్ కుమార్, శ్రీ ఎస్ హరీష్, జాయింట్ సెక్రెటరీ, రెవెన్యూ (విపత్తు నిర్వహణ), హైడ్రా కమిషనర్ శ్రీ ఎవి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ 10 సంవత్సరాల తర్వాత తొలిసారిగా వరదలపై యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నామని తెలిపారు. వరదలతో సంబంధం ఉన్న ప్రతి విభాగం రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో వరదలపై కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. గోదావరి, కృష్ణా పరీవాహక ప్రాంతాలలో వరద ముప్పును తగ్గించడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు.రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ తరపున ఒక టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు.వరదలు, కాలువలు, చిన్న డ్రైనేజీలనుంచి మొదలుకుని, హైరైజ్ భవనాల వరకు ఏ పరిస్థితి ఎదురైనా దానిని అధిగమించడానికి వీలుగా అధునాతన పరికరాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.అన్నీ విభాగాలు వరద ముప్పును ఎదుర్కోవడానికి కావలసిన ప్రణాళికలను సిద్ధం చేసుకుని రావాలని త్వరలో దీనిపై మరోసారి సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. హైడ్రా పరిధిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్ వివరించారు.గతంలో 30 బృందాలు ఉండగా దాన్ని 70 కి పెంచామని అలాగే సిబ్బంది సంఖ్యను 1800 నుండి 3500 వరకు పెంచడం జరిగిందని వివరించారు. దీనిపై మంత్రిగారు స్పందిస్తూ డిజాస్టర్ మేనేజ్మెంట్ కు సంబంధించి హైడ్రాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హైడ్రాకు కావలిసిన అధునాతన పరికరాలు అందిస్తామని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను పంపించాలని హైడ్రా కమిషనర్ గారికి సూచించారు.

---

## ఏడింతలు పెరిగిన

# రిజిస్ట్రేషన్లు ఆదాయం

### -రాష్ట్ర ఖజానాకు కాసులు

**టీ మీడియా, ఆగస్టు 29, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలో రాష్ట్ర ఖజానా నిండుతోంది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ఆదాయం పదేళ్ళలో ఏడింతలు పెరిగింది. అదే సమయంలో రిజిస్ట్రేషన్ అవుతున్న డాక్యుమెంట్లు రెండింతలకు పైగా పెరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. 2014-15లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.2,746 కోట్లు ఉంటే.. 2023-24కు వచ్చేసరికి రూ.14,588 కోట్లకు చేరింది. ఒక్క కరోనా ఏడాదిలో తప్ప మిగిలిన ప్రతి ఏడాది ఆదాయంలో వృద్ధి కనిపించింది. అదే డాక్యుమెంట్ల విషయానికొస్తే అప్పుడు 8.27 లక్షలు రిజిస్ట్రేషన్ కాగా.. గతేడాదికి ఆ మొత్తం 18.41 లక్షలకు చేరాయిస్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ డిపార్ట్‌మెంట్ వార్షిక నివేదికను తాజాగా రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. దీని ప్రకారం పోయిన ఏడాది ఎన్నికల సంవత్సరం కావడంతో అంతకు ముందు సంవత్సరం (2022-23)తో చూస్తే అగ్రికల్చర్ డాక్యుమెంట్లు లక్ష మేర తగ్గాయి. అదే నాన్ అగ్రికల్చర్ విషయానికొస్తే పెద్దగా మార్పు లేదు. గత సంవత్సరం నాన్ అగ్రికల్చర్ పరిధిలోని ఓపెన్ ప్లాట్లపై జనాలు ఎక్కువ అమ్మకాలు, కొనుగోళ్లు చేశారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. మొత్తంగా 10.50 లక్షల సేల్ డీడ్స్ జరిగితే అందులో 3.91 లక్షలు ఓపెన్ ప్లాట్ల ద్వారా క్రయవిక్రయాలు జరిగాయి. ఇందులో 1.03 లక్షలు ఇండ్లకు, ఫ్లాట్లకు 94,884, ఇక అగ్రికల్చర్లో 4.60 లక్షల సేల్ డీడ్స్ చేసుకున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. ఎక్కువగా ఆదాయం తెచ్చిపెడుతున్న జిల్లాల్లో రంగారెడ్డి టాప్ ప్లేస్‌లో ఉంది. ఆ తరువాత మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలు ఉన్నాయి.రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ పరిధిలో 2023-24లో అగ్రికల్చర్, నాన్ అగ్రికల్చర్ కలిపి రూ.4798 కోట్లు వచ్చాయి. ఇక అత్యల్పంగా ఆదాయం వచ్చిన దాంట్లో రూ.13 కోట్లతో కుమ్రం భీమ్ ఆసిపాబాద్ జిల్లా ఉంది. గత సంవత్సరం ఒక్క హెచ్ఎండీఏ పరిధిలోనే నాన్ అగ్రికల్చర్ కింద రూ.7476 కోట్లు వచ్చింది. ఎక్కువ ఆదాయం వస్తున్న టాప్ 30 సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్లలో ఫస్ట్ రంగారెడ్డి ఎస్ఆర్వో చోటు సంపాదించుకుంది. ఆ తరువాత గండిపేట రెండో స్థానంలో నిలిచింది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల ఆదాయంలో దక్షిణ భారతదేశంలో తెలంగాణ నాలుగో స్థానంలో కొనసాగుతోంది. మనకంటే ముందు మహారాష్ట్ర ఉండగా.. ఆ తరువాత కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ఉన్నాయి. తెలంగాణ కంటే తక్కువ ఆదాయం ఏపీలో వచ్చినట్లు నివేదికలో వెల్లడించారు.

---

# హైడ్రాకు రూ.25 లక్షల ఎంపి నిధులు

**టీ మీడియా, ఆగస్టు 29,హదరాబాద్ :** నగరంలో చెరువులు, కుంటలను ఆక్రమించి అక్రమ కట్టడాలకు తెర లేపిన అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తోంది హైడ్రా. అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రాకు మద్దతుగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ నిధులు అందజేశారు. ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ. 25 లక్షలు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలోని చెరువులను కాపాడేందుకే సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లోని చెరువులన్నీ కబ్జాకు గురయ్యాయన్నారు. కనీసం ఒక్క చెరువును కూడా కాపాడలేకపోయారని విమర్శించారు. అక్రమ కట్టడాలు చేపట్టిన వారు ఎవరైనా హైడ్రా వదిలిపెట్టదని ఎంపీ వ్యాఖ్యానించారు. డ్రగ్స్ నివారణ విషయంలో కూడా సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. హైడ్రాను ఇతర జిల్లాలలో కూడా అమలు చేయాలనే వినతులు ప్రభుత్వానికి అందుతున్నాయని.. జిల్లాలకు హైడ్రా విస్తరించాలని ఎంపీ అభిప్రాయపడ్డారు. హైడ్రాకు పూర్తి మద్దతు ఇస్తున్నామన్నారు.

# సీఎం రేవంత్ సోదరుడు ఇంటికి కూల్చివేత నోటీసులు

**-ఎలాంటి చర్యలు తీసుకున్నా అభ్యంతరం లేదు :తిరుపతిరెడ్డి**

టి మీడియా, ఆగస్ట్29,హైదరాబాద్:చెరువు భూముల ఆక్రమణలపై తెలంగాణ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. అక్రమణలకు పాల్పడ్డవారు ఎంతటి వారైనా వదలడం లేదు. తాజాగా.. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటికి కూడా కూల్చివేత నోటీసులు అంటించారు. ఈ ఇషయ్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది తెలంగాణగా మారింది. హైదరాబాద్ నగరంలోని దుర్గంచెరువు చుట్టూ అక్రమ కట్టడాలు ఎన్నో వెలిశాయి. అక్రమ నిర్మాణాలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇల్లు, కార్యాలయంతో సహా పలు ప్రముఖ నిర్మాణాలకు అధికారులు నోటీసులు ఇచ్చారు. వాటిని 30 రోజుల్లోగా తొలగించాలని నోటీసులు అంటించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. చెరువుకు ఆనుకుని ఉన్న నెక్టార్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, కావూరి హిల్స్, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు. వాల్టా చట్టంలోని సెక్షన్ 23(1) కింద ఈ నోటీసులు ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటిని నిర్ణీత గడువులోగా స్వచ్ఛందంగా కూల్చివేయాలని

ఆదేశించారు. లేదంటే అధికారులే కూల్చివేతలు చేపడతారని హెచ్చరించారు.కాగా హైడ్రా నోటీసులపై స్పందించిన సీఎం రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి స్పందించారు. 2015లో అమర్‌సొసైటీలో నివాసాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు సమయంలో ఎఫ్‌టీఎల్‌లో ఉందనే సమాచారం లేదని.. ఆ పరిధిలో ఉంటే ఎలాంటి చర్యలు తీసుకున్నా అభ్యంతరం లేదని తిరుపతి రెడ్డి స్పష్టం చేశారు.నగరం నడిబొడ్డున ఉన్న దుర్గంచెరువు, తీగలవంతెన హైదరాబాద్‌కి ఐకాన్‌గా మారిపోయింది. ఒకప్పుడు 100 ఎకరాల విస్తీర్ణంలో దుర్గం చెరువు ఉండేది. ప్రస్తుతం అది కాస్తా 84 ఎకరాలకు పరిమితమైంది. దాదాపు 16 ఎకరాలకు పైనే కబ్జాకు గురైంది. పదేళ్ల కిందట ఈ ఏరియాను నాన్-డెవలప్‌మెంట్ జోన్‌గా గుర్తించారు. అయితే దానికి సంబంధించి ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడంతో క్రమంగా విస్తీర్ణం తగ్గిపోతోంది. దుర్గం చెరువు చుట్టూ ఎన్నో విలాసవంతమైన విల్లాలు వెలిశాయి. రాజకీయ నాయకులు, ఇంజినీర్లు, రిటైర్డ్ బ్యూరోక్రాట్‌లు, ఎంతోమంది ఉన్నత స్థాయి వ్యక్తులు ఈ చెరువు చుట్టూ.. ఆక్రమణకు గురైన ప్రాంతాల్లో నివాసాలను ఏర్పాటు చేసుకున్నారు. వారిలో చాలామందికి అధికారులు తాజాగా నోటీసులు ఇచ్చారు. ఆ ఆక్రమణలను తొలగిస్తే.. కబ్జాకు గురైన దుర్గం చెరువుకు పునర్వైభవం వస్తుందని స్థానికులు చెబుతున్నారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన నీలం మధు

**టీ మీడియా, ఆగస్టు 29,పటాన్ చేర్వ్ :** శివానగర్ గ్రామంలోఎన్ ఎం ఆర్ సీనియర్ నాయకులు శ్రీ. మల్లెల నరేశ్ యాదవ్ నూతన గృహ ప్రవేశానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీర్నాల సత్యనారాయణ, ఎం డి.జకీయొద్దీన్, అమీరంజ కాంగ్రెస్ పార్టి కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి ఎంచుకోవడం హర్షణీయం

**-టీ టైం ని ప్రారంభించిన నీలం మధు**

**టీ మీడియా,ఆగస్టు 29,పటాన్ చెరువు** :మండలం పెద్దకంజర్ల గ్రామానికీ చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు సత్యానారాయణ ఏర్పాటు చేసిన టీ టైం షాప్ ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తమ సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు.ఎన్ఎంఆర్ యువసేన సభ్యుడు ప్రారంభించిన ఈ వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన అభిలాషించారు.ఈ కార్యక్రమంలో భూపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి,నరేష్ రెడ్డి, లక్ష్మణ్ యాదయ్య గౌడ్,నాగరాజుముత్యాలు,నాగభూషణం, లక్ష్మణ్ బాబు, విఘ్నేష్ కుమార్,శ్రీనివాస్ ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

**ఎపట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చురాము**

**టీ మీడియా, ఆగస్టు 29, వనపర్తి బ్యూరో :** ఓబిసి రాష్ట్ర బిజెపి పిలుపు మేరకు వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో ప్రభుత్వ గురుకుల హాస్టల్లో తనిఖీ చేయడం సమస్యల గురించి తెలుసుకున్న రాష్ట్ర కోఆర్డినేటర్ బచ్చురాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ పాల్గొని సమస్యలను పరిష్కరించే విదంగా చూడాలని చిత్తారి ప్రభాకర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రతి గురుకుల పాఠశాలలో వంటలు చేస్తున్న ఆయమ్మలకు ప్రభుత్వం నుండి సిబ్బందికి జీతాలు సరిగా రావడం లేదు. వారు దాదాపు 5 నెలల నుండి జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారు. వారు రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ కు తెలియజేయడం జరిగింది. వనపర్తి పట్టణ శాఖ తరుపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ మాట్లాడుతూ తనిఖీ చేయగా క్వార్టర్స్ శిధిల వ్యవస్థలో ఉన్నాయి కాబట్టి వెంటనే ఉపాధ్యాయులకు ప్రభుత్వం వారు చొరవ చూపించుకొని క్వాటర్స్ నిర్మించాలని రుచికరమైన భోజనం అందిస్తూ హాస్టల్ పిల్లలకు ఆరోగ్యాన్ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఏ సీతారాములు మాజీ కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్ అలివేలమ్మ, మాజీ బిజెపి అధ్యక్షురాలు మహిళా మోర్చా అధ్యక్షురాలు వారణాసి కల్పన, వనపర్తి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి, బిజెపి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు పెబ్బేటి విష్ణువర్ధన్ రెడ్డి,రాష్ట్ర మహిళా మోర్చా , వనపర్తి బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్,నవీన్ చారి, వనపర్తి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్, బిజెపి పట్టణ కార్యదర్శి కడమంచి శివ,ఓ బి సి మోర్చా పట్టణ అధ్యక్షులు నల్లబోతుల రవి, కుమార్ ఎస్సీ మోచ పట్టణ అధ్యక్షులు చానిక్య, లింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి

**టీ మీడియా, ఆగస్టు 29, వనపర్తి బ్యూరో :**

వనపర్తి పట్టణములో 23 వ వార్డుకు చెందిన పౌల్ట్రీ ఫార్మ్ అధినేత కె.మురళీధర్ రెడ్డి సతీమణి కె.లలితమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆమెను పరామర్శించి కుమారుడు పవన్ కుమార్ రెడ్డి కి ధైర్యం చెప్పారు.పాతకోట జయరెడ్డి కుమారుడు జయచంద్ర రెడ్డి ఇటీవల మరణించినారు.వారి ఇంటికి వెళ్లి ఆయన సతీమణి మంజులను ఓదార్చి ధైర్యంగా ఉండాలి అని అన్నారు.పాంరెడ్డి పల్లి యువకులకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి .బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన బోయ.చందు,బోయ. అశోక్ కి నిరంజన్ రెడ్డి నివాళులు అర్పించి వారి తల్లితండ్రులు కావాలి. వెంకటయ్య,శ్రీపురం. వెంకటస్వామి లను పరామర్శించి ధైర్యం చెప్పారు.అండగా ఉంటానని హామీ ఇచ్చారు.నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి,ఎం.డి గౌస్, వహీద్ చిట్యాల.రాము, నందిమల్ల.సుబ్బు,రామస్వామి,తోట.శ్రీను మరియు పామురెడ్డి పల్లి నాయకులు మన్నెపు రెడ్డి,నాగేంద్ర రావు,వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## రెచ్చిపోతున్న మట్టి మాఫియా!

**-వాహనదారుల రాకపోకలకు అంతరాయం..**

**-కనుమరుగు అవుతున్న వాగులు వంకలు**

**టీ మీడియా, ఆగస్టు 29, మహానంది:**మహానంది మండలం పరిధిలోని గాజులపల్లె, బసాపురం గ్రామాల మరియు అంకిరెడ్డి చెరువు సమీపంలోని వాగులు వంకల నుంచి అడ్డూఅదుపూ లేకుండా ఎర్ర మట్టి, గల్స్ మట్టి, గ్రావెల్ మట్టి తరలిస్తున్నారని స్థానికులు తెలిపారు. నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారి నందు నిత్యం వేల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తుంటారు. ఈ అక్రమంగా మట్టిని తరలించేటప్పుడు, వాహనదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని వాపోతున్నారు. పట్టించుకునే వారు లేకపోవడంతో, మాఫియా మరింతగా రెచ్చిపోయి ఎర్ర మట్టి, గల్స్ మట్టి, గ్రావెల్ మట్టిని తరలిస్తూ, మూడు పువ్వులు ఆరు కాయలుగా, సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు, రైతులు వాపోతున్నారు. రెవెన్యూ, అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమార్కులు పగటిపూటే మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారని, రెవెన్యూ అధికారులు ఎందుకు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని, ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక ట్రాక్టర్ గల్స్, గ్రావెల్, ఎర్ర మట్టిని రూ.1,500,2,000లకు అమ్ముకుంటు వేల రూపాయలు సంపాదించుకుంటున్నారని,స్థానికులు చెబుతున్నారు. పదుల సంఖ్యలో టాక్టర్ల ద్వారా ఎర్ర మట్టి, గల్స్ మట్టి, గ్రావెల్ మట్టిని అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండానే తరలిస్తున్నా, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారుల మౌనం పలు అనుమానాలకు తావిస్తోందని, బహిరంగంగా అక్రమ రవాణా జరుగుతున్నా, ఎందుకు పట్టించుకోవడం లేదని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు .అధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అక్రమ నిర్మాణాల కూల్చివేత

**-పంచాయతీ కార్యదర్శి సుభాష్**

**టీ మీడియా,ఆగస్టు 29, పటాన్ చేరువు** :నియోజకవర్గం ఇంద్రేశం గ్రామం పంచాయతీ పరిధిలో పరిమితి మించి అదనపు అంతస్తుల నిర్మిస్తున్న భవనాలను అధికారులు కూల్చివేత లు చేపడుతున్నారు జి ప్లస్ టు ఆనుమతులు తీసుకొని ఐదు ఆరు అంతస్తులు నిర్మాణాలు భవనాలు డి ఎల్ పి ఓ ఆదేశాల మేరకు కూల్చి వేయడం జరుగుతుంది ఇంద్రేశం గ్రామపంచాయతీ కార్యదర్శి సుభాష్ అన్నారు జి ప్లస్ టు పర్మిషన్ తీసుకొని అదనపు అంతస్తులు నిర్మిస్తున్న తదుపరి క్షణంలోనే కూల్చి వేస్తామని అలాగే అనుమతుల మేరకే నిర్మాణాలు చేపట్టాలని లేని పక్షంలో చట్ట పరంగా చర్యలు తీసుకుంటామనిఅన్నారు

## యూరియా కావాలా? మరో ఎరువు అదనంగా కొనాల్సిందే!

**- కంపెనీల ఇష్టారీతి దోపిడీ**

**-ప్రైవేటుతో పాటు ఇఫ్‌కో, క్రిభ్‌కో సైతం**

**-ఎంఆర్‌పి కంటే అధిక ధరలు వసూలు**

**టి మీడియా, ఆగస్ట్29,ప్రత్యేక ప్రతినిధి :** యూరియా కావాలంటే అందుకు సమాంతరంగా కంపెనీలు సూచించిన ఏదొక ఎరువును కొనాల్సిందే. అది చాలదన్నట్లు నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర (ఎంఆర్‌పి)పై అదనంగా చెల్లించాలి%%% ఇవీ రాష్ట్రంలో ఖరీఫ్ రైతు ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితి. దానికితోడు ఎపిలో ప్రధాన ఎరువుల ఉత్పత్తి కర్మాగారం నాగార్జున కంపెనీ తన ఉత్పత్తులను నిలిపివేసి ఫ్యాక్టరీని మూతేసింది. కొన్నేళ్లుగా రాష్ట్ర ఎరువుల అవసరాలను నాగార్జున కంపెనీ తీరుస్తోంది. వైసిపి ప్రభుత్వంలో ఎపి మార్క్‌ఫెడ్‌కు, రైతు భరోసా కేంద్రాలకు (ఆర్‌బికె) సైతం ఆ సంస్థ నుంచే ఎక్కువ మొత్తంలో ఎరువులు సరఫరా అయ్యాయి. ప్రస్తుతం నాగార్జున ఉత్పత్తులు మార్కెట్‌లో లేకపోవడంతో ఇతర సంస్థల సేల్స్ అధికారులు తమ ప్రొడక్ట్స్‌పై లాభాలు దండుకునేందుకు యూరియా కావాలంటే బయో ఉత్పత్తులను, ఇతర ఉత్పత్తులను, నానో ఎరువులను తప్పనిసరిగా కొనాలని లింక్ పెట్టి రైతులపై ఒత్తిడి తెస్తున్నారు. దాంతో యూరియా కోసం రైతులు తమకు అవసరం లేకపోయినా వాటిని కంపెనీల బలవంతంపై కొని నష్టపోతున్నారు. ఈ విధంగా రైతులను పీడించే సంస్థల్లో ఇఫ్‌కో, క్రిభ్‌కో వంటి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనివి కూడా ఉన్నా యని రైతులు వాపోతున్నారు. ఇంత జరుగుతున్నా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రధానంగా ఎపి వ్యవసాయశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ఎరువుల కృత్రిమ కొరత, ఎంఆర్‌పి ఉల్లంఘనపై సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా కంపెనీలను, వ్యాపారులను హెచ్చరించారు.

**ఏ పూటకాపూటే**

రాష్ట్రానికి, రేక్ పాయింట్లకు, జిల్లాలకు, అక్కడి నుంచి మండలాలు, గ్రామాలకు అవసరాలకను గుణంగా ముందస్తుగా ప్రణాళిక రూపొందించి సరఫరా చేయాలి. కాగా కేంద్రం నుంచి రాష్ట్రానికి యూరియా తగినంత రావట్లేదు. వచ్చినా కంపెనీల లింక్ విధానం వలన రైతులకు సరిగ్గా చేరట్లేదు. వచ్చిన ఎరువు కొన్ని గంటల్లోనే అయిపోతోంది. సరిపడా ఎరువుల నిల్వలు లేవు. ఏ పూటకాపూటే అన్నట్లుంది పరిస్థితి. రైతు సేవా కేంద్రాలకు యూరియా సరఫరా చేసేందుకు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న మార్క్‌ఫెడ్‌కు యూరియా తగినంత రావట్లేదు. ప్రతి ఏడాదీ ఇటువంటి సమస్యలు ఉత్పన్నమైనా ఎదుర్కొనేందుకు బఫర్ స్టాక్స్ పెట్టాల్సి ఉండగా అవి కూడా మార్క్‌ఫెడ్ వద్ద అంతగా లేవు.

**కేంద్రంపై ఒత్తిడి లేదు**

ఎరువుల అంశం కేంద్రం పరిధిలోనిది. రాష్ట్రాలు తమ అవసరాలను కేంద్రానికి తెలిపితే సమీక్షించి ప్రతి ఏడాదీ ఎరువులను కేటాయిస్తుంది. ఏ నెలకు ఎంత పరిమాణంలో ఏ ఎరువు కావాలో సీజన్ ప్రారంభంలోనే ప్లాన్ చేస్తుంది. ఇది సర్వసాధారణ ప్రక్రియ. అందుక నుగుణంగా ఎరువులను రాష్ట్రానికి తెప్పించి జిల్లాలకు, మండలాలకు, క్షేత్రస్థాయికి పంపించే పని రాష్ట్ర ప్రభు త్వానిది. కానీ ఎపి సర్కారు తన బాధ్యతను వదిలేసినట్లే కనిపిస్తోంది. కేంద్రం నుంచి ఎరువులు రాకపోతే ఒత్తిడి చేసి తెప్పించాలి. కానీ ఆ పని చేయట్లేదు. ఎంఆర్‌పి ఉల్లంఘనలు, కంపెనీల లింక్ దోపిడీపై చర్యలు చేపట్ట ట్లేదన్న విమర్శలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి

## భాధిత కుటుంబ నికి అండగా బి ఆర్ స్.నాయకులు

**టీ మీడియా, ఆగస్టు 29, జిన్నారం:** మండలం గడపోతరం గ్రామం పంచాయతీ మధిర కిష్టయ్య పల్లి గ్రామం లో రసాయన నీరు తాగి బసెటి సంతోష్ కుమార్ 18 బర్లు చనిపోయిన సమాచారం తో పటాన్చెరు నియోజకవర్గం బి ఆర్ స్ పార్టీ నాయకులు భాదిత కుటుంబని పరామర్శించి 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు ఈ సందర్భంగా భాదిత కుటుంబనికి బి ఆర్ స్ పార్టీ అనివిదల అండగా ఉంటామని తెలిపారు ప్రభుత్వం వెంటనే స్పందించి కంపెనీల పై చర్య తీసుకొని నష్ట ఫరిహారం చెలించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బి ఆర్ స్ పార్టీ నాయకులు బల్ రెడ్డి, ఆదర్శ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ప్రకాష్ చారీ,తొంటా అంజయ్య,మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, సురేందర్ గౌడ్,జనార్దన్, ఆంజనేయులు, కదీర్, ఆకుల నవీన్, బసేటి రాజు,వేణు, వెంకటేష్,పెంటేష్, కుమార్, శ్రీధర్, పరమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ గౌడ్, గణేష్, భీమ్ రావు,రావుల ఆంజనేయులు,ఆకుల కిరణ్, నాగేష్, కార్తీక్, బాలు,చిరంజీవి, సత్యనారాయణ చారీ,నవీన్, దేవయ్య, యాదగిరి, శ్రీరాములు, అనిల్,బిక్షపతి, కుమార్, మల్లికార్జున్,సుధాకర్,మాచబోయిన నర్సింగ్ రావు,ధర్మయ్యా, కే శ్రీకాంత్, మల్లేష్ తదితరులు పాలుగోన్నారు

## నిత్య అన్నదాన పథకానికి విరాళం



**టీ మీడియా, ఆగస్టు 29, మహానంది:** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్య అన్నదాన పథకానికి భక్తుడు విరాళం అందజేశారు. గురువారం హైదరాబాద్ చెందిన భవనాసి నారాయణ దంపతులు రూ.50,111 భక్తితో అందజేశారు.దాత నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేయగా, ఆలయ అధికారులు, వేద పండితులు శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను, బాండును, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## గుజరాత్‌లో భారీ వర్షాలతో 28 మంది మృతి..

**టి మీడియా, ఆగస్ట్29,గాంధీనగర్ :** గుజరాత్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు, వరదలు ముంచెత్తడంతో ఇప్పటి వరకు 28 మరణించారు. లోతట్టు ప్రాంతాల నుండి 17,800 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, 5,000 మందికి పైగా ప్రజలకు పునరావాసం కల్పించినట్లు గుజరాత్ ఆరోగ్య మంత్రి రుషికేష్ పటేల్ పేర్కొన్నారు. బుధవారం వరకు వడోదర నుండి 12,000 మందిని రక్షించినట్లు తెలిపారు. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు సంయుక్తంగా సహాయక చర్యలను చేపడుతున్నాయని అన్నారు.తూర్పు రాజస్థాన్ నుండి గుజరాత్ మీదుగా కదులుతున్న అల్పపీడనంతో రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండి) హెచ్చరించింది. పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది.స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్ (ఎస్ఇఒసి) ప్రకారం.. గుజరాత్ ఇప్పటి వరకు దాని సగటు వార్షిక వర్షపాతంలో 105 శాతం పొందింది. అనేక జిల్లాల్లో ముఖ్యంగా ద్వారక, జామ్‌నగర్, పోర్‌బందర్ మరియు రాజ్‌కోట్‌లలో గత 24 గంటల్లో భారీ వర్షాలు కురిసినట్లు తెలిపింది.

## ఏసీబీకి చిక్కిన డిప్యూటీ రిజిస్ట్రార్..

**టీ మీడియా, ఆగస్టు 29,మేడ్చల్ :** మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కో – ఆపరేటివ్ శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బొమ్మల శ్రీనివాసరాజు లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు.. ఏసీబీ సిటీ జోన్ –2 డీఎస్పీ శ్రీధర్ ఆద్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కో – ఆపరేటివ్ కార్యాలయంలో ఇవాళ జరిగిన రైడ్ లో శ్రీనివాస రాజు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.డీఎస్పీ శ్రీధర్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈనెల 24న తమకు ఫిర్యాదు అందిందని, దాని ప్రకారం నవ భారత్ కో – ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ కు ఒక కుటుంబానికి మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించటానికి ఆర్బిట్రైటర్ గా వెళ్లిన జిల్లా కో – పరేటివ్ డిపార్ట్ మెంట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఫిర్యాదుదారు నుంచి రూ.5లక్షలు లంచం డిమాండ్ చేశాడన్నారు.అందులో భాగంగా గురువారం లక్ష రూపాయలు కలెక్టరేట్ వద్ద కారు డిక్కీ తెరిపించి మధ్యవర్తుల సహాయంతో లక్ష రూపాయలు పెట్టీ లాక్ చేస్తుండగా వల పన్ని పట్టుకున్నామన్నారు. లక్ష రూపాయలు, కారును స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందుతుడిని కోర్టులో హాజరు పరుస్తామని వివరించారు.

## అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ కోసం స్థలం పరిశీలించిన

**ఎజిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

**టీ మీడియా, ఆగస్టు 29, వనపర్తి బ్యూరో :** ఐటీఐ కాలేజీ దగ్గర అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ బిల్డింగ్ కోసం స్థలం పరిశీలించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ఏటీసీ సెంటర్ బిల్డింగ్ కోసం 6.75 కోట్ల రూపాయలతో నిర్మించనున్నారు.ఆరు కోర్స్ లతో విద్యార్థులకు అందించనున్నారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, నందిమల్ల యాదయ్య, ఎల్లస్వామి, దాసరాజు భాస్కర్,గడ్డం వినోద్, ఐటీఐ కాలేజ్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు,సర్వే లో పాల్గొన్న అజయ్, యశ్వంత్, అరవింద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో విజృంభిస్తున్న సీజనల్ వ్యాధులు

**-ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో అధికారులు విఫలం..**

**టీ మీడియా, ఆగస్టు 29, మహానంది:** మహానంది మండలంలోని పలు గ్రామాల్లో పిల్లలు, పెద్దలు సీజనల్ వ్యాధులతో అల్లాడి పోతున్నారు. వర్షాకాలం ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మండల అధికారులు గాలికి వదిలేస్తున్నారు. గ్రామాల్లో మురుగునీరు నిల్వ ఉంటూనే ఉంటుంది. మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండి దోమలు స్వైరవిహారం చేయడంతో, వైరల్ జ్వరాలు వెంటాడుతున్నాయి. దీంతో పేదలు ప్రైవేటు ఆసుపత్రులపాలై జేబులకు చిల్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తున్నది.గత వారం రోజులుగా, మండలంలోని గ్రామాల్లో, ప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణం మార్పు వల్లనో లేక దోమల వల్లనో, చాలా మంది ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. అంతేకాకుండా మండలంలోని పాఠశాలల వసతి గృహాల్లో కూడా విద్యార్థులు, విద్యార్థినులు విష జ్వరాలతో, దగ్గు, జలుబులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొద్ది రోజుల క్రితం మండలంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులు, చాలామంది విష జ్వరాల బారిన పడి ఉన్న విషయం పాఠకులకు విధితమే. మండల వైద్య సిబ్బంది,ప్రజల ఆరోగ్యం కోసం గ్రామాల్లో నెలకొన్న, ప్రజల సమస్యను గుర్తించి, తగిన చికిత్సలు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. మండలంలోని వైద్య బృందం, గ్రామాల్లో పర్యటించి, ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నందున వారికి తగు జాగ్రత్తలు తెలిపి, వైద్య సేవలు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా మండలంలోని పాఠశాలల వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్య సమస్యలు తెలుసుకొని, వారికి చికిత్సలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపం, నీరు నిల్వ ఉన్న గుంతల వలన, దోమలు విజృంభిస్తున్నాయి. మండల అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్ మరియు దోమల నివారణ కోసం గ్రామాల్లో ఫాగింగ్ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## మేజర్ ధ్యాన్ చంద్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**టీ మీడియా, ఆగస్టు 29, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ ను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.గురువారం జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలోని హాకీ స్టేడియంలో ఉద్యోగుల స్నేహపూర్వక క్రీడలను ఏర్పాటు చేయగా కలక్టర్ క్రికెట్ బ్యాట్ తో ఆడి క్రీడలు ప్రారంభించారు.

వరుసగా మూడు సార్లు ఒలంపిక్ లో భారత దేశానికి బంగారు పతకం గెలవడంతో ప్రధాన భూమిక పోషించిన హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం అయిన ఆగష్టు 29న కేంద్ర ప్రభుత్వం జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రతి సంవత్సరం జరుపుకుంటుంది. అందులో భాగంగా వనపర్తి జిల్లాలో యువజన క్రీడా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల క్రీడా పోటీలను నిర్వహిస్తుంది. వాలీబాల్, క్రికెట్, చేస్, తాడు లాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఏ

# తప్పనిసరి అయితే నే సిజేరియన్

## ఎ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, ఆగస్టు 29, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగుల నుండి ఇష్టారీతిన ఫీజులు వసూలు చేయొద్దు.డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధి లక్షణాలతో ఆసుపత్రికి వస్తె తప్పకుండా రక్త నమూనాలను ఎలిజా పరీక్షలకు పంపించాలి. తప్పనిసరి అయితే తప్ప గర్భిణీలకు సిజేరియన్ చేయొద్దు అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధి లక్షణాలతో రోగులు ప్రైవేట్ ఆసుపత్రికి వస్తె తప్పకుండా రక్త నమూనాలను ఎలిజా పరీక్షలకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమోదు అవుతున్న నేపథ్యంలో గురువారం ఉదయం వనపర్తి వనపర్తి పట్టణంలోని సుధా నర్సింగ్ హోమ్, సృష్టి హాస్పిటల్ ను కలక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో డెంగ్యూ, మలేరియా వ్యాధులతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని కలిసి మాట్లాడారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది, ఎంత చార్జి వసూలు చేస్తున్నారు. అనే వివరాలతో పాటు సీజనల్ వ్యాధి అనుమానిత రోగుల నుండి రక్త నమూనా

సేకరించి ఎలిజా పరీక్షలకు తప్పనిసరిగా పంపించాలని ప్రైవేట్ డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నుండి ఇష్టారీతిన ఫీజులు వసూలు చేయవద్దని చికిత్సకు ఎంత చార్జి తీసుకుంటారో సూచిక బోర్డు పెట్టాలని సూచించారు.గర్భిణీలు ప్రసవానికి వస్తె సిజేరియన్ కాకుండా సాధారణ ప్రసవాలు జరిగేవిధంగ చూడాలన్నారు. తప్పనిసరి అయితే తప్ప సిజేరియన్ చేయొద్దని సూచించారు. ఇప్పటివరకు జరిగిన ప్రసవాల రిజిస్టరు పరిశీలించారు.

సెల్లార్ ను కేవలం వాహనాల పార్కింగ్ కు మాత్రమే ఉపయోగించాలని ఇతర అవసరాలకు ఉపయోగిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సృష్టి హాస్పిటల్ లోని సెల్లార్ లో ఎక్సేరే గది ఉండటం, ఆక్సిజన్ సిలిండర్లు, ఇతరత్రా సామాన్లు ఉండటం గమనించిన కలక్టర్ మున్సిపల్ ఇంజనీరును పిలిపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెల్లార్ లో కేవలం వాహనాలు నిలిపేందుకు తప్ప ఇతర అవసరాలకు వినియోగించడానికి వీలు లేదని తెలిపారు.వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి.

వసతి గృహంలో ఉండే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గురువారం జంగిడిపురం ఎస్సీ ప్రిమెట్రిక్ బాయ్స్ హాస్టల్ ను సందర్శించిన కలెక్టర్ వసతి గృహంలో విద్యార్థులకు ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. డైనింగ్ హాల్, ఇతర మౌలిక సదుపాయాల కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఎస్సి కార్పొరేషన్ ఈ.డి నుషితను ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని వార్డెన్ ను ఆదేశించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి నుషిత, వైద్యులు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం.

## ఎ శిథిలావస్థలో మెయిన్ లైన్ స్తంభం

## పట్టించుకోని అధికారులు

**టీ మీడియా ఆగస్టు 29 చిన్నంబావి:**

చిన్నంబావి మండలం గడ్డ బస్వాపూర్ గ్రామం లో విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రమాదకరం గా మారింది.విద్యుత్ శాఖ అధికారులకు గ్రామ ప్రజలు పలు మార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.గ్రామం లో మెయిన్ ట్రాన్స్ఫారం నుండి గ్రామం లోకి వున్న విద్యుత్ మెయిన్ లైన్ స్తంభం శిథిలావస్థకు చేరింది. ఆ ప్రాంతం మొత్తం వివిధ రకాల పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఏపుగా పెరిగి ప్రమాద కరంగా మారింది.వివిధ రకాల తిగల మొక్కలు విద్యుత్ లైన్ లకు ఎగబాకాయి,అటుగా వెళ్తున్న వాళ్లకు,మేతకు వెళ్ళే ముగా జీవలకు ఏమైన ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామ ప్రజలు వాపోతున్నారు.ఇక నైనా విద్యుత్ అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్థంభాన్ని తొలగించి నూతన స్తంభాన్ని ఏర్పాటు చేసి, ట్రాన్స్ఫారం పరిసరాల్లో పిచ్చి మొక్కలను, కంప చెట్లను తొలగించి ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాలి.

## తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన కిన్నెర శాంతి.

**టీ మీడియా, ఆగస్టు 29, పెద్ద దోర్నాల**

:దోర్నాల నూతన తహసిల్దారుగా కిన్నెర శాంతి. గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయ డిప్యూటీ తాసిల్దార్ సాలమ్మ వీఆర్వోలు.సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తహసిల్దార్ కిన్నెర శాంతి మాట్లాడుతూ.పెద్ద దోర్నాలలోని ప్రజలకు సేవలు అందించేందుకుముందుంటానని అన్నారు. ప్రజల సమస్యలు అవసరాలు అనుగుణంగా పనిచేస్తుంది తెలిపారు. నూతన తాసిల్దార్ కిన్నెర శాంతి కి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు. దొడ్డ శేషాద్రి. సంటి. ఈదర మల్లయ్య. తంగిరాల చెన్నారెడ్డి. తాతి రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## న్యాయం చేయండి

**డిజిపి కి ఫిర్యాదు చేసిన స్వప్న**

**టీ మీడియా,అగస్ట్ 29,గోదావరిఖని**

:పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో నివాసం ఉండే, సింగరేణి అర్జీ.వన్ లో కార్మికురాలుగా పనిచేస్తున్న జనగామ స్వప్న, గురువారం డీజీపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాల, కమిషన్లకు, ఏఐటీయూసీ,సిపిఐ నాయకులు మడ్డి ఎల్లయ్య గౌడ్,అతని అనుచరులపై, ఫిర్యాదు చేశారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ వెల్ఫేర్, అసోసియేషన్ నాయకుల,ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి, తెలంగాణ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, వెంకటయ్య,కమిషన్ సభ్యులు కొంకటిలక్ష్మీనారాయణ,తెలంగాణ ప్రభుత్వ మహిళా కమిషన్ చైర్మన్, నేరెళ్ల శారద,మానవ హక్కుల కమిషన్, నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్,డైరెక్టర్,ను కలిసి వినతి పత్రాలు ఇచ్చారు.న్యాయం చేయాలని బాధితులను తక్షణమే అరెస్టు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని,వివిధ కమిషన్ చైర్మన్ లకు వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో బాధితురాలు జనగామ స్వప్న తో పాటు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు కడారం వినయ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు,సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ ముఖ్య సలహాదారులు, పులిమోహన్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంపెల్లి సతీష్, బేగరీ రాజు పెద్దపల్లి జిల్లా కన్వీనర్, లంక సదయ్య,రాష్ట్ర కార్యదర్శులు, వై యాదగిరి, తొండ యాదయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు బడికల కృష్ణ ఆర్జీ,వన్ ఉపాధ్యక్షులు,జనగామ నరసయ్య,ఆర్ జి వన్ కార్యదర్శి దుర్గం శంకర్, ఆర్జీవన్ ఏరియా కమిటీ నాయకులు ఆర్నా కొండ రమేష్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్,భూపెల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భౌతికకాయానికి పూలమాలతో శ్రద్ధాంజలి

**టీ మీడియా, ఆగస్టు 29, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని ఇంద్ర కాలనీలో గంధం నాగన్న భార్య సాయమ్మ చనిపోవడం జరిగింది. ఆమె భౌతిక కాయానికి ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నందిమల్ల రాములు జిల్లా అధ్యక్షులు, గంధం నాగరాజు, టీ మద్దిలేటి, సిపిఎం వార్డు కార్యదర్శి, గంధం మదన్, గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గంధం కొండలయ్య, సాయమ్మ భౌతికకాయానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు.

## ఘనముగా జాతీయ క్రీడా దినోత్సవం

**టీ మీడియా ,ఆగస్టు 29 ,పెద్ద దోర్నాల**

:దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని , మరియు తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.హాకీ మాంత్రికుడు "మేజర్ ధ్యాన్ చంద్" చిత్ర పటానికి ..మరియు "గిడుగు వెంకట రామ మూర్తి.చిత్ర పటానికి ప్రధానోపాధ్యాయులు ఎస్ .వి.నారాయణ రెడ్డి స్టాఫ్ సెక్రటరీ వి. నాగమూర్తి మరియు ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామా నాయక్ హెచ్.రామా నాయక్ ఎస్.ఏ. తెలుగు అనుసూయ దేవి పూలమాలలు వేసి నివాళు అర్పించి అనంతరం క్రీడా జ్యోతి.ప్రజ్వలన. చేశారు. క్రీడా ప్రతిజ్ఞ చేశారు. తదుపరి విద్యార్థుల క్రీడా వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా పాఠశాల స్టాఫ్ సెక్రటరీ వి. నాగమూర్తి మాట్లాడుతూ క్రీడా రంగానికే వన్నె తెచ్చిన ఆణిముత్యం ధ్యాన్ చంద్ అని, ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్ మాట్లాడుతూ. మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తి దాయక జీవితాన్ని మరియు క్రీడల ఆవశ్యకతను, ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియ జేశారు. యం.గోపి రెడ్డి మాట్లాడుతూ.మనిషికి శక్తిని.. మనసుకు ఉల్లాసాన్ని ఇచ్చేయే క్రీడలు" అని మరియు క్రీడల యొక్క ప్రాముఖ్యతను తెలిపారు.

**బహుమతుల ప్రధాత :** మిడ్ డే మీల్స్ ఏజెన్సీ షేక్ బాషా క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ స్టీల్ క్యారేజ్ బాక్సులు(50)బహూకరించారు. అనంతరం ఆటల-పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో విజేతలైన బాల,బాలికలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వి. నాగమూర్తి ఫిజికల్ డైరెక్టర్ పి.రామా నాయక్ హెచ్.రామా నాయక్ పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విజయ మాణిక్యం అనసూయ దేవి కిరణ్ కుమార్ పోలయ్య మీటే నాయక్ వెంకట శివ కుమారి చంద్రమౌళి , శిరీష రాణి ఆంజనేయులు ఆవులయ్య మారుతి రెడ్డి ,యోగా మాస్టర్స్ మహేశ్వర్ రెడ్డి, ప్రేమ్ చంద్, గోపిరెడ్డి, ఉపాధ్యాయేతర సిబ్బంది, తదితరులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన

**ఎరాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి**

**టీ మీడియా, ఆగస్టు 29, వనపర్తి బ్యూరో :** వనపర్తి నియోజకవర్గం నుండి 20 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేయడం జరిగింది.చిన్నారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఆదుకోవడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతో సహాయపడుతుందని అన్నారు. వనపర్తి నియోజకవర్గం నుండి 20 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, కదిరే రాములు, నందిమల్ల యాదయ్య, కిరణ్ కుమార్,రాగి వేణు, వేనాచారి, బాబా,పెంటన్న యాదవ్,అబ్దుల్లా,ప్రవీణ్ రెడ్డి,పాండురావు,సురేష్ గౌడ్, దాసరాజు భాస్కర్, ఎల్లా స్వామి,అశోక్ రెడ్డి,ద్యారపోగు వెంకటేష్, గడ్డం వినోద్,వెంకటేష్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## ముఖేష్ అంబానీని బీట్ చేసిన గౌతమ్ అదానీ

**-నీరజ్ బజాజ్ కుటుంబం పదో స్థానం**

**- భారతదేశందేశ నయా కుబేరులు**

**టీ మీడియా, ఆగస్టు 29,ఢిల్లీ:** భారతీయ కలియుగ కుబేరుడు ఎవరంటే వెంటనే ముఖేష్ అంబానీ అని చెప్పేవారు.. అయితే ఇప్పుడు ముఖేష్ అంబానీని బీట్ చేసి నయా అభినవ కుబేరుడుగా అవతరించాడు ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ. పోర్టులు, విమానాశ్రయాలు, సిమెంట్, గ్రీన్ ఎనర్జీ వంటి భిన్న రంగాలలో పనిచేస్తున్న బిలియనీర్ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ ఇప్పుడు మన దేశంలోనే కాదు ఆసియాలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా మారారు. చాలా కాలంగా నంబర్-1 స్థానంలో ఉన్న ముఖేష్ అంబానీని వెనక్కి నెట్టాడు. గౌతమ్ అదానీ 2023 ప్రారంభంలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికను ఎదుర్కోవలసివచ్చింది. దాదాపు ఏడాది తర్వాత ఈ అద్భుతం జరిగింది. అదానీ వ్యాపారంలో ఎదురైన ఒడిదుడుకుల నుండి కోలుకోవడానికి ఒక సంవత్సరం కంటే ఎక్కువ సమయం పట్టింది. 31 జూలై 2024 వరకు డేటా ను ప్రకటించిన హురున్ ఇండియా రిచ్ లిస్ట్ 2024 ప్రకారం గౌతమ్ అదానీ దేశంలోనే అత్యంత ధనవంతుడు. ఆయన సంపద రూ.11.6 లక్షల కోట్లు దాటింది.

**ప్రతి 5 రోజులకు ఒకరు బిలియనీర్**

హురున్ ఇండియా జాబితా ప్రకారం ఈ సంవత్సరం జూలై 31, 2024 వరకు భారతదేశం ప్రతి 5 రోజులకు ఒక బిలియనీర్‌ను సృష్టించింది. ఆసియాలో సంపద సృష్టిలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుండగా.. అదే సమయంలో చైనాలో సంపద క్షీణిస్తోంది. 2024 నాటికి భారతదేశంలో సంపద సృష్టిలో 29 శాతం పెరుగుదల నమోదైంది. దేశంలో బిలియనీర్ల సంఖ్య 334 కి చేరుకుంది.

**జాబితాలో చేర్చబడిన వ్యక్తులు ఎవరంటే**

హురున్ ఇండియా రిచ్ ప్రకటించిన ఈ జాబితాలో అదానీ మొదటి ప్లేస్ లో ఉండగా ముఖేష్ అంబానీ రెండో స్థానానికి చేరుకున్నారు. ముఖేష్ అంబానీ సంపద రూ.10.14 లక్షల కోట్లకు చేరింది. 3.14 లక్షల కోట్ల సంపదతో హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్.. కుటుంబం ఈ జాబితాలో మూడవ స్థానంలో ఉన్నారు.ఎస్. వ్యాక్సిన్ తయారీ కంపెనీ సీరమ్ ఇన్‌స్టిట్యూట్ యజమాని పూనావాలా మన దేశంలోనే సంపన్నుల లిస్టు లో నాలుగో స్థానంలో ఉన్నారు. సన్ ఫార్మాస్యూటికల్స్‌కు చెందిన దిలీప్ శాంఘ్వీ ఐదో స్థానంలో ఉన్నారు. గత 5 సంవత్సరాలలో భారతదేశంలోని టాప్-10 బిలియనీర్లలో నిరంతరంగా చేరిన వ్యక్తులు 6 మంది ఉన్నారు. ఈ జాబితాలో కుమార్ మంగళం బిర్లా కుటుంబం ఆరో స్థానంలో, గోపీచంద్ హిందూజా ఏడో స్థానంలో, రాధాకృష్ణ దమానీ ఎనిమిదో స్థానంలో, అజీమ్ ప్రేమ్‌జీ తొమ్మిదో స్థానంలో, నీరజ్ బజాజ్ కుటుంబం పదో స్థానంలో నిలిచారు.

**తొలిసారిగా సంపన్నుల లిస్టు లో అడుగు పెట్టిన షారుఖ్ ఖాన్**

అయితే ఈ సంపన్నుల లిస్టు లో తొలిసారిగా బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ అడుగు పెట్టినట్లు తెలుస్తోంది. స్టార్ హీరో షారూఖ్ ఖాన్ రూ. 7,300 కోట్ల సంపదతో హురూన్ సంపన్నుల జాబితాలో అడుగుపెట్టాడు. షారుఖ్ సంపద వ్యాపార భాగస్వామి జుహీ చావ్లా కంటే చాలా ఎక్కువ. రూ. 4,600 కోట్ల నెట్‌వర్త్ ఎంటర్‌టైనర్‌లలో జుహీ చావ్లా రెండవ స్థానంలో నిలిచింది. షారుఖ్ సంపద పెరుగుదలకు కారణం కోల్ కతా నైట్ రైడర్స్ లో వాటా, రెడ్ చిల్లీస్ ఎంటర్ టైన్మెంట్ అని తెలుస్తోంది. ఇక సిని ప్రముఖులు సంపన్నుల జాబితాలో హృతిక్ రోషన్, అమితాబ్ బచ్చన్, కరణ్ జోహార్ లు వరసగా మొదటి ఐదు స్థానాల్లో ఉన్నారు.

## శ్రీశైల క్షేత్రంలో కనులపండువగా స్వర్ణ రథోత్సవం

**టీ మీడియా, ఆగస్టు 29,శ్రీశైలం :** భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి క్షేత్రమైన శ్రీశైలంలో స్వర్ణ రథోత్సవం కనుల పండువగా జరిగింది. ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని గురువారం రథోత్సవం నిర్వహించారు. అంతకుముందు వేకువ జామున స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. ఆ తర్వాత స్వర్ణరథంలో స్వామి, అమ్మవార్లకు ప్రతిష్టించారు. లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పటించి స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణ రథోత్సవాన్ని మహాద్వారం ఎదుట నుంచి ఆలయ నాలుగు మాఢవీధుల్లో నిర్వహించారు. రథోత్సవంలో కోలాటం, చెక్క భజనలు, జానపదా కళారూపాలు భక్తులను అలరించాయి.రథోత్సవంలో జగద్గురు పీఠాధిపతి చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి, ఈవో డీ పెద్దరాజు దంపతులు, అర్చకస్వాములు, వేదపండితులు, పలునిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, శివసేవకులు పాల్గొన్నారు. స్వర్ణరథం దాతలు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు సైతం ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో జన్మల పుణ్యఫలితంగానే తమకు స్వర్ణరథం సమర్పించే అవకాశం లభించిందన్నారు. ప్రతినెలా ఆరుద్ర నక్షత్రం రోజున దేవస్థానం రథోత్సవం నిర్వహించడం ఆనందం కలిగిస్తుందన్నారు. ఈవో పెద్దిరాజు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ధర్మప్రచారంలో భాగంగా దేవస్థానంలో మరిన్ని భక్తి, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామన్నారు.

## పభుత్వ పాఠశాలలో.మిడ్ డే మీల్ కార్యక్రమం

**టీ మీడియా,ఆగస్టు 29,పెద్ద దోర్నాల** :దోర్నాలదోర్నాల మండలంలోని స్కూల్ శానిటేషన్ కో ఆర్డినేషన్ కమ్యూనిటీ ఇన్వాల్యూమెంట్ మీటింగ్ లో భాగంగా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వెల్ఫేర్ అసిస్టెన్స్ మరియు ఎస్.ఎం.సి.చైర్మన్ సమావేశం దోర్నాల హై స్కూల్ నందు మండల విద్యా శాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎస్.ఎం.సి చైర్మన్ లు పాఠశాల అభివృద్ధి లో తోడ్పాటు అందిచలని అలాగే మధ్యాహ్నభోజనం పరిశీలించి వారం లో రెండు రోజులు పాఠశాల మరుగుదొడ్లు ఫొటోస్ ఇమ్మ్ అప్ నందు అప్లోడ్ చేయాలనీ తెలిపారు. అలాగే సచివాలయం వార్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్ లు వారం లో రెండు రోజులు ఫొటోస్ అప్లోడ్ చేయాలనీ తెలిపారు.. ఉపాధ్యాయులు సమయానికి విద్యార్థుల హాజరు నమోదు చేయాలనీ సిలబస్ ఆధారంగా విద్యా బోధన చేయాలనీ తెలిపారు అలాగే సెప్టెంబర్ 1వ తేదీ నుండి 15 తారీకు వరకు పాఠశాల లో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే పాఠశాల లో ఆగస్టు 30 న వన మహోత్సవం నిర్వహించాలని తెలిపారు.. ఈ కార్యక్రమం లో మండల విద్యా శాఖ అధికారి టు ఎం . కొండలరావు మరియు పాఠశాల ల ప్రధానోపాధ్యాయులు మరియు సచివాలయం సిబ్బంది ఎస్.ఎం.సి.చైర్మన్ లు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుందాం

**టీ మీడియా, ఆగస్టు 29, మహానంది:** గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుందామని కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం మహానందిలోని అయ్యన్నగర్ తెలుగు గంగ వద్ద వినాయక ఘాట్ ఏర్పాటులో భాగంగా గణేష్ ప్రతిమకు పూజలు నిర్వహించి ప్రతిష్టించారు.ఈ సందర్భంగా కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మహానంది మండలంలో వినాయకుని నిమజ్జన ఉత్సవానికి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఉండేందుకే గణేష్ ఘాటు ఏర్పాటు చేశామని అన్నారు.మండలంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ, భక్తి భావంతో సాంప్రదాయాలను కాపాడుతూ, మట్టి వినాయకులను పూజించాలన్నారు. నిమజ్జన మహోత్సవానికి కాలుష్య రహితంగా, హిందూ సాంప్రదాయాలను పాటిస్తూ, ఎవరికి ఇబ్బందులు కలిగించకుండా, ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు, చోటు చేసుకోకుండా, నిర్వహించడానికి ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.విద్యుత్ అలంకరణతో పాటు క్రైన్ సహాయంతో నిమజ్జనం ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు నిర్ణయించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కాశయ్య, ప్రధాన కార్యనిర్వాహక కార్యదర్శి కాకర్ల శివ, ప్రధాన కార్యదర్శి భూమ సుబ్బరామయ్య, సభ్యులు నాగరాజు, సుబ్బరాయుడు, రాజు, తోట కిట్టు, పలువురు పాల్గొన్నారు.

## ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర.

**-మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**టీ మీడియా, ఆగస్టు 29,హదరాబాద్ :** ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. కందుకూరులో 385 ఎకరాలు సర్వే నంబర్ 9లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారని.. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895లో పేద రైతుల దగ్గర బినామీల పేరుతో తీసుకుంటున్నారని.. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పీఏల పేరుమీద భూములు కొంటున్నారన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడుతానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గిందని.. రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డీకే అరుణను గెలిపించారని విమర్శించారు. మోదీతో మాట్లాడుకొని వచ్చి తెలంగాణలో బీజేపీ ఎంపీలను రేవంత్ రెడ్డి గెలిపించారన్నారు. రుణమాఫీపై తాము రిపోర్ట్ ఇస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడే బాధ్యతను ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చారన్నారు.

## రాజ్యసభ సభ్యత్వానికి మోపిదేవి, బీద రాజీనామా

**టీ మీడియా ,ఆగస్ట్ 29,ఢిల్లీ:**వైసీపీకి ఇద్దరు ఎంపీలు రాజీనామా చేశారు. సీనియర్ నేత, ఏపీ మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా ఆయన రిజైన్ చేశారు. ఈమేరకు మరో ఎంపీ బీద మస్తాన్ రావు తో కలిసి రాజ్యసభ చైర్మన్ ను కలిసి, రాజీనామా లేఖను అందజేశారుఅనంతరం వైసీపీకి గుడ్ బై చెబుతున్నట్లు మోపిదేవి వెంకటరమణ ప్రకటించారు. తన రాజీనామాకు చాలా కారణాలు ఉన్నాయన్న మోపిదేవి వెంకటరమణ.. చాలా రోజుల పాటు ఆలోచించాకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.గెలుపైనా ఓటమైనా స్థానిక రాజకీయాల్లో ఉండడమే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. రాజ్యసభకు రావడం తనకు ఇష్టంలేదన్నారు. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. టీడీపీలో తనకు ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనేది త్వరలోనే తెలుస్తుందని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని ఈ సందర్భంగా మోపిదేవి స్పష్టం చేశారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

**టీ మీడియా, ఆగస్టు 29, వనపర్తి బ్యూరో :**వనపర్తి జిల్లా కేంద్రంలో ఇందిరా కాలనీ 5 వ వార్డు లో మరణించిన మరియమ్మ( సాయమ్మ) కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి .వనపర్తి పట్టణంలో ఇందిరా కాలనీ 5 వ వార్డుకు చెందిన మరియమ్మ (సాయమ్మ) అనారో